# 'పెదవి-చివర యెదను నిలుపువేళ!'

**కౌ**సల్యా సుప్రజా రామా... పూర్వా సంధ్యా ప్రవర్తతే
ఉత్తిష్ఠ నరశార్దూలా కర్తవ్యం దైవ మాహ్నికం...'

దూరంగా గుట్టమీది వెంకటేశ్వరస్వామి ఆలయంలో సుప్రభాతం మొదలయ్యింది. రాత్రంతా వర్షం కురవటం వల్ల వాతావరణం మబ్బు పట్టి చల్లగా ఉంది. బెడ్ పై ఓసారి కదిలి చలికి దుప్పటిలో మరింత ఒదిగి పడుకున్నాడు మనీష్.

ఫోన్ మోగింది.

"క్షణక్షణం"లో శ్రీదేవిలా ముసుగు తియ్యకుండానే ఫోన్ అందుకుని 'హల్లో!' అన్నాడు.

'సుప్రభాతం' అటునుండి వినిపించింది.

'ఓహ్ నువ్వా... ఏంటిలా...?' పూర్తిగా మత్తు వదలకుండానే అడిగాడు.

"ఏదైనా చెప్పు"

"ఇంత తెల్లారాకా...' బద్ధకంగా అన్నాడు.

'ఆడపిల్ల ఫోన్‌లో కూనిరాగంలా సుప్రభాతం పాడి మేలుకొలుపుగా పలకరిస్తే పులకరించి మెలకువ తెచ్చుకోక తెల్లారి అంటూ ఈ నస గోలేమిటి...?'

ఆమె మాటల ధాటికి అతడి మత్తు వదిలేసింది. ముఖంమీది నుండి ముసుగు తీసి అలవాటుగా అరచేతుల్ని కళ్ళెదుట పెట్టుకుని అదృశ్యశక్తిని అదృష్టం కోసం స్మరించుకున్నాడు. తరువాత అప్పుడే బెడ్‌మీది నుండి లేవటానికి బుద్ధిపుట్టక గొంతు వరకూ దుప్పటి సవరించుకుని ఆ అమ్మాయిని కాసేపు టీజ్ చేద్దాం అనిపించి ఫోన్ సరిగా పట్టుకుని అడిగాడు.

"ఏదో అన్నట్టున్నావ్"

"ఏక్, దో లెక్క పెట్టినట్టు ఏ, దో అనలేదు. ఏదైనా చెప్పు అన్నాను...'

'ఏదైనా ఏది చెప్పను...?'

'ఏదో ఒకటి'

'ఏ, దో ఒకటా...?'

'నా మాట నాకే అప్పజెప్తున్నమాట. అందుకే అంటాను. నువ్వు బాగా మాట్లాడతావు'.

'సమాధానంగా మళ్ళీ నీ మాట నీకే అప్పజెప్పనా...'

'ఏమని?' క్యూరియస్‌గా అడిగింది.

"ఇప్పుడేమన్నావ్?" అడిగాడు.

'బాగా మాట్లాడతావు అన్నాను.'

'అదే మాట్లాడతావనెరిగి అంటున్నాను.'

'హావ్... బావుంది... మాట్లాడు...' త్రిల్లయ్యింది.

'బావుందన్న వాళ్ళలో నీ నెంబరు మూడు వందోరు...' గొప్ప చెప్పాడు.

"అయితే మాట సరిహద్దోరి రాకుండా చూసుకుంటాను...' వెంటనే అంది.

'సరే... ఆ పనిలో ఉండు... పెట్టేస్తాను...' పెట్టెయ్యబోయాడు మనీష్.

అతడికి ఆమె ఎవరో తెలియదు. తన ఫోన్ నెంబరు ఎలా పట్టిందో కూడా తెలియదు. ఏడాదిగా రోజు విడవకుండా తనకి ఫోన్ కొడుతుంది అనిపించినప్పుడల్లా పిలిచి మరీ పలకరిస్తుంది. తన ప్రమేయం ఏం లేకుండా ప్రామిసింగ్‌గా ఎంగేజ్ చేస్తున్న ఆమె, రోజూ ఆఫీసులో ఎదురుగా కూర్చునే అప్సర స్టెనో మోనికా అంత అలవాటు అయిపోయింది. ఎదురుగా ఉంది కదా అని అదే పనిగా చూస్తూ ఉండకపోయినా రోజుకోసారైనా మోనికా ముఖం చూడకపోతే ఎలా తోచదో, ఈమె గొంతు రోజుకోసారైనా వినకపోతే కూడా అదే పరిస్థితి. అయితే అతడికి తెలియదు. అలా కనిపించి ఫోన్ వినిపిస్తున్నది ఒక్కరేనని. తెలుసుకోవాలంటే గొంతు గుర్తుపట్టటం అతడికి అంత కష్టం కాకపోయినా అతడికెప్పుడూ ఆ అవసరం, అనుమానం రాలేదు. అదీకాక ఫోన్‌లో ఎంత చిన్నపిల్లలా అల్లరిచేస్తుందో, సీటులో అంత పెద్దరికంతో ఒద్దికగా మసలుకుంటుంది. అందుకే అతడికి మోనికాపై ఆ అభిప్రాయం ఎప్పుడూ కలగలేదు.

'పెట్టేస్తావా... ఎలా పెడతావో పెట్టు... రెచ్చగొడుతున్నట్టుగా అటువైపునుండి వినిపించటంతో పెట్టబోయిన వాడు ఆగిపోయి అన్నాడు.

'పట్టు పడుతున్నావా...?'

'ముందు పెట్టు మ్యావ్... ఎలా పెడతావో

శాంతా సూర్య




మాష్తామగా... పాడేసింది.

'ముందేగా చెప్పేది...' షార్ప్‌గా మరల తాళించాడు.

'షట్ ...' కోప్పడిందామె.

అతడు మాట్లాడలేదు. అతిగా మాట్లాడుతున్నాననిపించి ఆగిపోయాడు.

'కమాన్ ప్రొసీడ్' మళ్ళీ పలకరించింది.

'సారీ బేబీ...'

'ఇప్పుడేమన్నావని...? పర్లేదు ఆ మాత్రం ఎక్సెప్టబుల్...' గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

'నేను చెప్పింది అందుక్కాదు.'

'మరి...?'

'ఇంకోర్ని వెతుక్కోమని చెప్పబోయే ముందు...'

'ఇంకోర్నా... ఎందుకు...?' ఆమె గొంతు ఆశ్చర్యపడింది.

'ఆపోజిట్ సెక్స్‌తో గంటల తరబడి మాట్లాడి థ్రిల్లయ్యే వయసు కాదు నాది...' విడమర్చి చెప్పాడు మనీష్.

'నాది కేవలం థ్రిల్లే అంటావ్' నొచ్చుకుంది.

'తప్పితే మిగతా అంతా నిల్...' తేల్చి చెప్పాడు.

'నువ్వు నన్ను సరిగా అర్థం చేసుకోవటం లేదు...' హర్ట్ అయినట్టుగా ఆమె గొంతు గాద్గదికమయ్యింది. అతడదేం పట్టించుకోకుండా తన ధోరణిలో చెప్పాడు.

'నిన్ను నువ్వు సరిగా అర్థం చేసుకోలేక నీ వ్యక్తిత్వాన్ని వ్యర్థ పరుస్తున్నావ్...'

'నాకు నేనుగా బయటపడ్డాననేగా నీకీ చిన్నచూపు...' బాధగా అంది.

'పర్లేదు. నీకూ తెలివి తేటలున్నాయ్'

ఆమె పూర్తిగా ఉడుక్కుంది.

'థాంక్స్'... ఉక్రోషంగా అని... 'మరి నీ తెలివితేటలు పరీక్షించనీ...' కసిగా అంది.

'మంచిది... విను...' ఆమెను ఇంకొంత కవ్విస్తూ అన్నాడు.

'నా మాటలను బట్టి నేను 'ఎలా' ఉంటానని నీ ఊహ...?'

'సమాధానం నీ ప్రశ్నలో నువ్వే చెప్పేస్తే నేను వేరే ఊహించటానికేం ఛాన్సుంది...?'

'నేనా... లేదే... చెప్పలేదే...' పజిలయ్యింది.

'ఎ(ఏ)లా ఉంటానని'

'ఛీ... నేనేం బట్టలిప్పుకునుండను...' మెత్తగా కోప్పడిందామె.

'థాంక్ గాడ్... టెక్స్‌టైల్స్ వల్ల దేశానికి

ట్యాక్స్‌లైనా ల్యాక్స్‌లో లాభిస్తాయి.'

అతడి జోక్‌కి ఆమె హాయిగా నవ్వుకుంది. అతడి దుడుకుతనం ఆమె ఉడుకుమోత్తనాన్ని మరిపించి మురిపించింది.

'చూస్తుంటే నువ్వు డబ్బు మనిషిలా ఉందే...' హాస్యమాడింది.

'నా పేరులోనే ఉందది...' నిజం చెప్పాడు.

'ఎందుకంత వ్యామోహం'

'వ్యామోహం కాదు... వ్యాపకం... సంపాయించాలనే ఆలోచనే లేకపోతే లోకం ఉండదు. ఉండనివ్వదు. చేకువఝామున కూడా వ్యాకులపాటుతో పొట్లు పొడిచి పాట్లు పెడుతుంది.

అతడి సమాధానంలో బరువుని మించిన నిజం ఉందని గ్రహించినా అతడిని ఈజీ చెయ్యటానికి చిన్నపిల్లలా అంది.

'ఎందుకింత చిన్న వయసులో వేదాంతం...'

'వేదాంతం కాదు... వృథా అంతం... నాకిప్పుడు బాధలేదు... నన్ను నేను బోధ చేసుకోగలను.'

అతడి మాటలోని సీరియస్‌నెస్‌కి ఆమెకు తెలియకుండానే బహువచనం వాడింది...

'మీరు వేదం చదివారా...?'

'భేదం చదివాను మనుషుల మధ్య...'

అతడెక్కడో పెద్ద దెబ్బతిని ఉంటాడనిపించి తన పరిధిలో అడిగింది.

'మీరు ముందెవర్నయినా ప్రేమించారా...?'


'ఆ...'

'ఎవర్ని...' ఆత్రంగా అంది.

'నన్నే... నాలోని ప్రేమ భావాన్ని...'


అతడి సమాధానానికి హాయిగా ఊపిరి పీల్చుకుని, తరువాత కొద్దిగా తటపటాయించిన మీదట అడిగింది.

## లేటు



"ప్రతిరోజూ ఆఫీసుకు లేట్‌గా వస్తావ్! ఇంటిదగ్గర ఏం పని చేస్తావోయ్" అడిగాడు ఆఫీసర్.

"వంటపని సార్" చెప్పాడు శ్రీను.



"వంట నువ్వొక్కడివే చేస్తున్నావా! నేను కూడా చేసి, నీకంటే ముందు రావటం లేదు" గద్దించాడు ఆఫీసర్.

ఎస్.ఆర్.రెడ్డి, నాగినేనిప్రోలు



## డోంట్ వర్రీ బి...హ్యాపీ

డింపుల్ చుట్టూ 'ఆంటీ... ఐలవ్ యూ' అని తిరుగుతున్న సన్నీ ఈ మధ్య డింపుల్‌తో స్విట్జర్లాండ్ వెళ్ళినప్పుడు, వీరితో వచ్చిన జుహీచావ్లా ఎక్కువ మక్కువ చూయించే సరికి డింపుల్ బాధ పడిందట.

కానీ చివరకు సన్నీ నవ్వుతూ "జుహీతో ఏదో సరదాగా ఉన్నాను. కానీ, నువ్వే నా ప్రాణం" అని డింపుల్‌తో చెప్పిందాకా డింపుల్ మనసు శాంతించ లేదట. సారీ జుహీ!

'నన్ను ప్రేమించగలరా...'

'అడాల్సెన్స్' నవ్వాడు.

'దాదా...?' ఆశ్చర్యపడింది.

'అవును బేబీ... అనుకుని చేస్తే అది ప్రేమ కాదు...'

ఆమె ముందు ఉడుక్కుంది. తరువాత వ్యంగ్యంగా అంది.

'మీరు ప్రైమలో రీసెర్చి చేశారా...?'

'భ్రమలోంచి బయట పడ్డాను...'

'మీరు రచయితా...?'

'కాదు... ఎందుకలా అడిగావ్...?'

'మాటల్లో ప్రాస ఉపయోగిస్తుంటేనూ...'

'ప్రాస కూర్చగల ప్రతివాడు కవి అనిపించుకోడు...'

'అపస్తపడుతున్నట్టున్నారు' నవ్వింది.

'వాస్తవాన్ని అధోగతి పట్టించలేక...' ధాటిగా అన్నాడు.

'ఆవేశపడుతున్నారు...' బ్రేక్ వేసింది.

అతడు కొంత సర్దుకుని మళ్ళీ టీజింగ్ ధోరణిలో అడిగాడు.

'నీ అభిమాన నాయిక ఎవరు...'

'రోజా... అదే మధుబాల'

'యండమూరిగారి వెన్నెలో ఆడపిల్ల అనుకున్నానే...'

'ఏం మిమ్మల్నిలా ఫోన్‌లో ప్రేమతోనే ఆడుగుతున్నాననా...?'

'తెలివైన దానివే... నీ వయసెంత...?'

'రెండు రెళ్ళు మల్లాదిగారి ఆరు కాదు... ఇరవైరెండు...'

'ఏయ్...' ఉలిక్కిపడి బెడ్‌మీది నుండి లేచాడు మనీష్.

'ఎందుకలా అరిచారు...' అటునుండి వినిపించింది.

'సారీ... ఇన్నాళ్ళు ఏ టీనేజ్ అమ్మాయో అనుకుని...' అతడింకేదో అనబోతుంటే ఆమె అందుకుంది...

'ఆట పట్టించారు తప్పితే అసభ్యంగా ఏం మాట్లాడారు లెండి'

అతడికేదో అర్జంటుగా జ్ఞాపకం వచ్చి అడిగాడు.

'సభ్యసమాజం పెట్టిన పెళ్ళికొడుకుల వేలం పాటలు గాలానికి ఎవరైనా చిక్కారా...?'

'కట్నం పట్నంలా దినదినాభివృద్ధి చెందుతుంది.'

తనకి పెళ్ళి కాలేదన్న విషయాన్ని అతడు అడిగినంత తెలివిగానూ చెప్పిందామె.

'ఎవర్ని నిందిస్తారు మీరు...?'

'పోటీ ఎక్కువుంటే రేటు పెంచి సొంతం చేసుకుపోయే మనిషిలోని స్వార్థాన్ని...'

ఆమె అంత తీసి పారెయ్యవలసిన వ్యక్తి కాదని అతడికి అర్థమయ్యింది. అదే అడిగేవాడు కూడా...

"ఇంత లోతుగా ఆలోచించే మీరు మీపై ముందు ఎందుకంత తక్కువ అభిప్రాయాన్ని ఏర్పరిచారు...?'

'మనిషి వయసులోనైనా, విజ్ఞానంలోనైనా ఎంత పెద్దవాడైపోయినా ఏ ఒక్కరి దగ్గరో చిన్న పిల్లాడిలా అల్లరి చెయ్యాలనుకోవటం సహజం. అలా అల్లరి చెయ్యాలనుకున్న వ్యక్తి అంటే ఎంతో ఇష్టం. అభిమానం ఉండాలి."

ఆమె చెప్పిన దాంట్లో నిజం కంటే, ఆమె చెప్పాలనుకున్న దేమిటో అతడికి అర్థమయ్యింది. అయినా ఇంకాస్త విపులంగా ఆమె నోటిద్వారానే విందామని అడిగాడు.

'మీపై ఎందుకంత మనువిచ్చారు...?'

'నేనే చెప్పాలా...?' చెప్పకనే చెప్పినట్టు ఒక్కమాటతో మనసు విప్పి చెప్పిందామె.

'అక్కర్లేదు...' దాగుడు మూతలు ఆపేశాడు మనీష్.

'చెప్పండి... మిమ్మల్ని ఎప్పుడు కలుసుకోనిస్తారు...?' అడిగిందామె.

'వాస్తవం కంటే ఊహే ఎప్పుడూ బావుంటుంది.' ఆమెను మరోసారి ఆలోచింమకొమన్నట్టుగా హెచ్చరించాడు మనీష్.

'ఊహ వాస్తవం కానప్పుడు ఊహించి లాభం ఏమిటి...?' ఆమె తన నిశ్చితమైన

అభిప్రాయాన్ని తెలిపింది.

'మీలో మెటీరియలిజం కనిపిస్తుంది...' తన భయాన్ని వ్యక్తం చేశాడు మనీష్.

'అంటే'

'అది భావుకత్వం, మెటీరియలిజం రెండూ రెండు వేర్వేరు భావాలు కదా...'

అతడి ఉద్దేశ్యం ఆమెకు అర్థమయ్యింది.

'ప్రేమ భావుకత్వానికి, పెళ్ళి మెటీరియలిజానికి నూచీలనే కదా మీ సూచన. అవసరం మాష్టారూ... ఆడపిల్లకు అంద అవసరం. ఈ అవసరం నాణానికి రెండు వైపులా బొమ్మ బొరుసులా ఆడదానిలో భావుకత్వాన్ని మెటీరియలిజాన్ని సంయమనం చేసి ఉంచుతుంది.'

ఆమె పైన, ఆమె అభిప్రాయాలపైన ఆమెకు డిమాండ్ ఉండటాన్ని అతడు అభినందించకుండా ఉండలేక పోయాడు.

'గుడ్... మీ విశ్లేషణ బావుంది'

ఆమె మాట్లాడలేదు.

'భావుకత్వం మెటీరియలిజం సంయమనంలో ప్రేమను నిర్వచించండి' అడిగాడు.

'నిర్వచనం చెప్పలేను. నిజం చెప్తాను. ప్రేమంటే పర్దుబాటు'

ఆమెను ఇంక మాట్లాడించ వలసిన అవసరం లేదనిపించింది ఓ నిర్ణయానికొచ్చాడు మనీష్.

'నైస్... మీరు నాకు నచ్చారు. తన అభిప్రాయాన్ని చెప్పాడు.

'అయితే థాంక్స్ ఇప్పుడే చెప్పను'

'మరెప్పుడు ఫస్ట్ నై...'

'ఆ... ఆ... అప్పుడే అంత దూరం వెళ్ళిపోకండి. ముందు ఆఫీసుకి రండి'

'అంటే... నువ్వు...' భృకుటి ముడిచాడు మనీష్.

'చూడబోతూ జాడలెందుకు...?' ఆఫీస్‌కి వచ్చేంత వరకైనా అతడిని సస్పెన్స్‌లో ఉంచుదామని ఫోన్ కట్ చేసి ఉద్యోగినుల వసతి గృహంలో తన గదికేసి నడిచింది మోనికా.

కొద్ది నిమిషాల తరువాత స్నానాల గదిలో షవర్ క్రింద షివర్ అవుతూ వినవచ్చింది ఓ గొంతు... 'ఎన్ని జన్మల పుణ్యాల ఫలమో... నేడు నేను నీదానవైనాను...'

అక్కడ అలా ఉంటే ఇక్కడ మనీష్ మస్తిష్కంలో ఓ చరణం...' అడగక ఇచ్చిన మనసే ముద్దు... అందీ అందని అందమే ముద్దు. విరిసీ విరియని పువ్వే ముద్దు... తెలిసీ తెలియని మమతే ముద్దు..." □□



క్లోజ్ అప్ టు ది స్టార్ కుష్బూ



హాయ్ రీడర్స్!

అసలు పేరేంటో మీకు తెలుసా? నఖత్ ఖాన్. అంటే ఖుష్బూ అన్నమాట. ఖుష్బూ అంటే పరిమళం. నా డేట్ ఆఫ్ బర్త్ అందరిలా దాచుకోకుండా నిజం చెప్పేస్తాను... 29 న సెప్టెంబర్ 1970. నా ఎత్తు అయిదు అడుగుల అయిదు అంగుళాలు. మరి బరువెంతో అని అనుకుంటున్నారా? అంత బరువేం కాదులేండి. నేను నటించే చిత్రాల్లోని హీరోలు నన్ను అవలీలగా ఎత్తుకోగల బరువు ఉన్నాను. సాహసం గల పురుషులు, మంచి నడవడిక గల స్త్రీలు అంటే నాకు ఇష్టం. హిపోక్రాట్స్ అంటే కోపం. బొద్దింకలు అంటే చచ్చేంత భయం. షూటింగ్ లేని రోజుల్లో కొడైకెనాల్ వెళ్ళాలనిపిస్తుంది. నాకొచ్చిన బహుమతుల్లో బెస్ట్ గిఫ్ట్ ఏమిటో తెల్సా మీకు?... నా కంటే పెద్దగా ఉన్న చిరుత పులి... అది నా బ్రదర్ ఇచ్చాడు. నేను దేవుణ్ణి స్నేహితుడిగా భావిస్తాను. రాత్రి పడుకోబోయే ముందు ఒక గ్లాస్ పాలు తాగడం నా అలవాటు. చరిత్రలో 'ఛత్రపతి శివాజీ' మహారాజు నాకు నచ్చిన వ్యక్తి నన్ను విడవకుండా నన్ను అంటి పెట్టుకునేవి ఏమిటో తెల్సా... నా దుస్తులు. అన్ని చిత్రాల కంటే నాకు బాగా నచ్చిన చిత్రం 'నాయకుడు' ఈ సినిమాని నేను 10 సార్లు చూశాను. నాలో ఉన్న లోపం అందరితో 'కలిసి మెలిసి' ఉండటం. 'రూబీ' రత్నము ధరిస్తాను. 'సఫారీ' పర్ఫ్యూమ్స్ అంటే నాకు చాలా ఇష్టం. 'రిచియా రిచ్' కామిక్స్ నాకిష్టమైనవి. నా అభిరుచి... వంట చేయడం సెలవుల్లో కొడైకెనాల్లో లవర్‌తో గడపాలన్నది నా ఐడియా కాని నా 'లవర్' ఎవరో మీకు మాత్రం చెప్పను. కుటుంబ బంధాలపై నాకు సెంటిమెంట్ ఉంది. ఇంకా నా గురించి చెబితే అది అతిశయోక్తి అవుతుంది... అందుకే ఇక గుడ్ బై!

సి.యె.ల్యాం రాజ్